ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 25 సెప్టెంబరు , 2026 | పేజీలు : 6

## మూసీకి భారీగా వరద

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : అల్పపీడన ప్రభావంతో ఎగువన కురుస్తున్న వర్షాలతో మూసీ ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. బుధవారం సాయంత్రం నుండి గురువారం సాయంత్రం వరకు వరద ప్రవాహం భారీగా వస్తుంది. 24 గంటల్లో 1,150 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు మూసీ అధికారులు ప్రకటించారు. మూసీ పూర్తి స్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుతం 641 అడుగులకు పైగా నీరు చేరింది. ఈ అల్పపీడన ప్రభావం ఇలాగే కొనసాగితే మూసీ ప్రాజెక్టు పూర్తిగా నిండుకోనుంది. వరద నీరు భారీగా వస్తుండడంతో నీటి పారుదల శాఖ అధికారులు, పోలీసులు మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. మూసీ వాగులోకి వెళ్ళవద్దని సూచించారు. అక్కడక్కడ గస్తీని కూడా ఏర్పాటు చేశారు.



# శిథిలావస్థలో త్రిపురారం పిహెచ్‌సి

### వర్షం కురిస్తే చాలు..భయంతో వణుకుతున్న సిబ్బంది,రోగులు
### పైకప్పు పెచ్చులు ఊడి పడుతుండడంతో ఆందోళన





ప్రజాపక్షం/త్రిపురారం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బంది,రోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆరోగ్య కేంద్రం భవనం పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. పైకప్పు నుంచి పెద్ద ఎత్తున పెచ్చులు ఊడి పడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని సిబ్బంది, పేషెంట్లు బిక్కుబిక్కుమంటున్నారు.వర్షం కురిసినప్పుడల్లా భవనం పైకప్పు నుంచి నీరు కారడంతో పాటు పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో పైకప్పు దెబ్బతినడంతో భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరినట్లు కనిపిస్తోంది. తాజాగా పైకప్పు నుంచి ఊడిన పెచ్చులు సిబ్బంది పనిచేసే ప్రాంతంలో పడటంతో వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దీంతో విధులు నిర్వహించాలన్నా భయంతోనే పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది.

**పేషెంట్లకు తప్పని భయాందోళన**

చికిత్స కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు సైతం భయంతో కాలం వెళ్లదీస్తున్నారు.వర్షం పడుతున్న సమయంలో పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడుతుండటంతో రోగులు, వారి వెంట వచ్చిన బంధువులు ఆందోళనకు గురవుతున్నారు.వైద్యం కోసం వచ్చే వారికి ఆరోగ్య కేంద్రంలోనే రక్షణ లేకపోవడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలి**

ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో కొనసాగడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారులు వెంటనే స్పందించి భవనానికి మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైతే కొత్త భవనం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే అధికారులు స్పందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పిహెచ్‌సిని పరిశీలించిన ఎంపిడిఒ**

ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడిపడుతున్నాయన్న సమాచారం అందడంతో గురువారం ఎంపిడీవో కూన్‌రెడ్డి విజయకుమారి ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.భవనం పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడుతున్న ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పేషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

## ప్రణయ్ హత్య కేసు నిందితుడు అబ్దుల్ బారి గుండెపోటుతో మృతి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: దేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన మిర్యాలగూడకు చెందిన పేరు మోసిన ప్రణయ్ హత్య కేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న నిందితుడు అబ్దుల్ బారి తీవ్ర గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యాయి. ప్రణయ్ హత్య కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న అబ్దుల్ బారి చర్లపల్లి కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నాడు. కాగా బుధవారం తెల్లవారుజామున అతనికి తీవ్రమైన ఛాతీ నొప్పి రావడంతో గమనించిన జైలు సిబ్బంది తక్షణమే వైద్య చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు పోలీసు అధికారులు ధ్రువీకరించారు.మృతుడు అబ్దుల్ బారి నల్లగొండ పట్టణంలోని ప్యారన భాగ్ కాలనీకి చెందినవాడని పోలీసులు తెలిపారు. గతంలో గుజరాత్ మాజీ హోంమంత్రి హరేన్ పాండ్యా హత్య కేసులోనూ ప్రమేయం ఉండి జైలు శిక్ష అనుభవించినట్లు వివరించారు. ఆ తర్వాత మిర్యాలగూడలో జరిగిన ప్రణయ్ ముర్రుదైన సంఘటనలో ఏ4 నిందితుడిగా జీవిత ఖైదు శిక్ష పడి జైలులోనే ఉంటున్నాడు. హఠాత్తుగా గుండెపోటు రావడం, ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రాణాలు దక్కకపోవడంతో జైలు అధికారులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## నాలల అక్రమణతో లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు

### ఇళ్లలోకి చేరిన వరదనీరు... ప్రజలు తీవ్ర ఇబ్బందులు
### నాలలను పునరుద్ధరించాలి

ప్రజాపక్షం/నడిగూడెం: మండల కేంద్రంలో నాలాలు అక్రమణలకు గురికావడంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక లోతట్టు ప్రాంతాల్లోకి చేరుతుంది. గురువారం ఉదయం కురిసిన వర్షానికి పలు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపునీరు చేరిన ఇళ్లను మండల ప్రత్యేక అధికారి, డిఏఫ్‌వో దామోదర్‌రెడ్డి తహసీల్దార్ మంగా, సర్పంచ్ దున్న శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళి, నాలాల అక్రమణల కారణంగానే వర్షపునీరు ఇళ్లలోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిశీలించి నాలాలను ఆక్రమించిన ప్రాంతాలను గుర్తించి మూడు రోజుల్లో అక్రమణలు తొలగించి, వర్షపునీరు సాఫీగా వెళ్లేలా నాలాలను పునరుద్ధరించాలని అదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అక్రమణదారులు కూడా గ్రామ ప్రజలను ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామ శ్రేయస్సు దృష్ట్యా అక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని అక్రమణదారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ప్రజాపక్షం/డిండి; విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, సమాజంలో గౌరవం కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం డిండి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 70వ ఎస్‌జిఎఫ్ పోటీలను ఎంఎల్‌ఏ బాలునాయక్ ప్రారంభించారు. నారిమళ్ల ప్రవళిక అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణం సాధించడం మన ప్రాంతానికే గర్వకారణం అని విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇచ్చినప్పుడే విద్యార్థుల్లో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఎంఎల్‌ఏ అన్నారు. అండర్14, అండర్17 బాల బాలికల విభాగాల్లో ఈ పోటీలు సెప్టెంబర్ 24, 25 తేదీల్లో నిర్వహిస్తున్నారు. జ్యోతి ప్రజ్వలనతో ఎంఎల్‌ఏ ఆటలను ప్రారంభించారు. దేవరకొండలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయనున్నట్లు ఎంఎల్‌ఏ హామీ ఇచ్చారు. తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ఎంపిడిఓ వేజన, ఎంఈఓ నర్సింహా, సిఐ బీసన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఉద్యమాల్లో ఎస్‌టియుటిఎస్ పాత్ర అభినందనీయం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిన మొట్ట మొదటి ఉపాధ్యాయ సంఘంగా స్టేట్ టీచర్స్ యూనియన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ (ఎస్‌టియుటిఎస్) కు ప్రత్యేక గుర్తింపు ఉందని మిర్యాలగూడ మండల విద్యాధికారి డి. ధర్మానాయక్ పేర్కొన్నారు. గురువారం మిర్యాలగూడ మండల కేంద్రంలోని ఎంఆర్‌సి ఈదులగూడెంలో ఎస్‌టియుటిఎస్ 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 80 వసంతాల ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టియుటిఎస్ గత ఎనిమిది దశాబ్దాలుగా నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు.ఉపాధ్యాయ సంఘ ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ కె. జయశంకర్, వి.పి. రాఘవాచారి వంటి మహనీయులు ఈ సంఘం ద్వారా ప్రజా జీవితానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి సేవలందించడం ఎస్‌టియుటిఎస్ చరిత్రలోనే విశిష్టమైన అంశమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌టిఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ కొనకంచి వీర రాఘవులు, ఎస్‌టియుటిఎస్ నల్లగొండ జిల్లా శాఖ ఆర్థిక కార్యదర్శి కొనకంచి వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ మండల శాఖ అధ్యక్షులు అంబటి వీరనారాయణ, ప్రధాన కార్యదర్శి వలిశెట్టి విజయభాస్కర్, జిల్లా నాయకులు రమావత్ రామ్ సింగ్, ఆంగోతు తావురియా, రమావత్ లాలు, ఎన్. సురేష్ కుమార్, ఎం. నవీన్ కుమార్ పాల్గొన్నారు.



## అక్టోబర్ 3న జర్నలిస్టులకు ఏఐ సోషల్ మీడియాపై వర్క్‌షాప్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అక్టోబర్ 3న జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సోషల్ మీడియాపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ వర్క్‌షాప్‌కు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియాలో నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్లు హాజరు కానున్నారని తెలిపారు.ఉదయం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై,సాయంత్రం సోషల్ మీడియాపై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. నల్లగొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చెత్తమయమైన ఎన్ఎస్‌పి కాలువ గట్లు



**ప్రజాపక్షం/మేళ్లచెరువు :** మేళ్లచెరువులో సాగునీటి కోసం నిర్మించిన ఎన్ఎస్‌పి కాలువ కట్టలు చెత్తాచెదారంతో నిండి డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. స్థానికులు, వ్యాపారులు తడి, పొడి చెత్తతోపాటు బీరు సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, కంప చెట్లను నేరుగా కాలువలో పడేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతూ దోమలు, ఈగలు పెరిగిపోతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతుంది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంలో, వ్యర్థాలను తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. తక్షణమే చెత్తను తొలగించి, సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**ప్రజాపక్షం/త్రిపురారం :** మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చెరుకుపల్లి సతీష్‌కు చెందిన పాడి గేదె విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గురువారం ఉదయం మేత కు వెళ్లిన గేదె, సాయంత్రం సమయంలో గ్రామంలోని ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు యజమాని తెలిపారు. సమాచారం అందు కున్న విద్యుత్ శాఖ జేఎల్ఎం లావుడి రవి,పశు వైద్యాధి కారి ఎల్. రామకోటి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని,తన జీవనాధారమైన గేదెను కోల్పోవడంతో తీవ్రంగా నష్టపో యానని, ప్రభు త్వం తనను ఆదుకోవాలని యజమాని సతీష్ కోరారు.

## వాలీబాల్ అంతర కళాశాల సెలక్షన్లు వాయిదా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25,26 తేదీల్లో నిర్వహించాల్సిన వాలీబాల్ అంతర కళాశాల సెలక్షన్లు అకాల వర్షాల కారణంగా వాయిదా వేస్తున్నట్లు స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ మద్దిలేటి గురువారం తెలిపారు. వాయిదా పడిన సెలక్షన్లకు సంబంధించిన కొత్త తేదీలను త్వరలో తెలిపారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు,క్లెయిమ్‌లకు అవకాశం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ బ్రాంచ్ నిర్వహణ కమిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు ఎన్నికల అధికారి, జాయింట్ రిజిస్ట్రార్,జిల్లా సహకార అధికారి టి. మమత తెలిపారు.ముసాయిదా ఓటర్ల జాబితాను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, నోటీసు బోర్డుతో పాటు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, నల్లగొండ పురపాలక సంఘ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం,మండల ప్రజా పరిషత్ కార్యాలయం,జిల్లా సహకార అధికారి కార్యాలయాల నోటీసు బోర్డులపై అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.అభ్యంతరాలు లేదా క్లెయి మ్‌లు ఉన్న సభ్యులు సెప్టెంబర్ 28 లోపు రాష్ట్ర ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీకి కూడా సమర్పించవచ్చని తెలిపారు. సెప్టెంబర్ 30న అదనపు ఓటర్ల జాబితా, అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రకటించనున్నట్లు వెల్లడించారు.తుది ఓటర్ల జాబితా అందిన అనంతరం ఎన్నికల అధికారి ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయనున్నట్లు ఎన్నికల అధికారి టి. మమత తెలిపారు.

## డ్రగ్స్ మహమ్మారిపై ఏపూరి దండోరా

### సెప్టెంబర్ 29 సభను చారిత్రాత్మకం చేయాలి





**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు అందరూ ఏకమై దండోరా వేయాల్సిన సమయం ఆసన్నమైందని యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు.డ్రగ్స్ పై ఏపూరి దండోరా సభను విజయవంతం చేసేందుకు బుధవారం పట్టణంలోని పీఆర్‌టియూ భవన్ లో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.టీఎస్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గూడపూరి సంజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ తెలంగాణలో గంజాయి,డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనమవుతోందని, ఇది కుటుంబ సమస్య మాత్రమే కాదు,సమాజ సమస్య అని అన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద కూడా డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోందని, ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నా ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే డ్రగ్స్ పై ఏపూరి దండోరా నినాదంతో సెప్టెంబర్ 29న గడియారం సెంటర్ లో మహాసభ నిర్వహిస్తున్నామని,ఇది మాటలకు పరిమితం కాకుండా డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి గడపకు చైతన్యాన్ని తీసుకెళ్లే సభ అని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి, విద్యార్థి, యువకుడు ఈ సభలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వివిధ ప్రజా,విద్యార్థి,కుల సంఘాల నాయకులు గట్టిగుండ్ల రవి,పాలడుగు నాగార్జున,బకరం శ్రీనివాస్, మేడి నరసింహ,కందుల మోహన్,పుల్లెంల సందీప్,ఐతగోని జనార్ధన్ గౌడ్,తలారి రాంబాబు, నాగరాజు,బొజ్జ దేవయ్య,ఎర్రోళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తికి ప్రతిరూపం ఎన్ఎస్ఎస్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్)లో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1969లో స్థాపించబడిన ఎన్ఎస్ఎస్ 57వ సంవత్సరానికి చేరుకుందని అన్నారు.ఈ పథకం ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహ అలవడుతుందని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పాటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కన్వీనర్ వి. శ్రీధర్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య,ఎం.వెంకటరెడ్డి, డాక్టర్ బొజ్జా అనిల్,కె.శివరాణి, డాక్టర్ ఆదే, ఎం.సావిత్రి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరొకరికి కొత్త జీవితం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :నేత్రదానంతో మరొకరికి కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చని ప్రముఖ వైద్యులు డాక్టర్ హరినాథ్ అన్నారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించినఆవిర్భావ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేత్రదా నం, అవయవ దానాల ప్రాధాన్యతపై విద్యార్థులకు వివరించారు.ఈఉద్యమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని సమాజాన్ని చైతన్యపరచాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ద్వారా దేశ సామాజిక, రాజకీయ,ఆర్థిక,సాంస్కృతిక అంశాలను పరిశీలించి సేవా కార్యక్రమాలలో నిమగ్నం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి, పీఓలు డాక్టర్ షరీఫ్, డాక్టర్ విజయ్ కుమార్, శ్రీనివాస్, రమేష్ నాయక్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ఎస్‌సి,ఎస్‌టి కమిషన్ చైర్మన్ పర్యటన

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాష్ట్ర ఎస్‌సి,ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిటీ సభ్యులు ఈ నెల 25న జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు కొండమల్లేపల్లి మండలం దేంజీలాల్ తండాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను, 10:30 గంట లకు పిల్యా తండాను,11 గంటలకు గుడి తండాను సందర్శి స్తారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు దేవరకొండలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తారని, మధ్యాహ్నం 1 గంటకు కనగల్ మండలం రేగట్టె గ్రామానికి చేరుకుంటారని తెలిపారు.అక్కడ భోజనానంతరం మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి వెళ్తారని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డులో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి డ్రైనేజీలు చెత్తతో నిండిపోయి మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ నన్నెపంగ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు శ్రవణ్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి డ్రైనేజీలను శుభ్రం చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వార్డు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రైనేజీల్లో చెత్తాచెదారం వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

## నాడు కరెంటు వెలుగులు..నేడు కోతలే




**ప్రజాపక్షం/నకిరేకల్ :** నాడు కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో 24 గంటల కరెంటు అందించారని, నేడుకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు కోతలే మిగిలాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లగాటి ప్రసన్నరాజ్ విమర్శించారు .బీఆర్ఎస్‌పిలుపు మేరకు మాజీ విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్)ను గురువారం సందర్శించారు. బిఆర్ఎస్ నాయకులు చెరుకు వెంకటాద్రి,యాతాకుల సోమయ్య,చౌగొని శంకర్, యాతాకుల కిరణ్,వంటెపాక సుందర్, కందాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పాపన్న గౌడ్



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా వంగూరి పాపన్న గౌడ్ నియమితులయ్యారు. నల్లచెలమూల గ్రామానికి చెందిన పాపన్న గౌడ్ గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ గౌడ్ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు రామచంద్రయ్య గౌడ్ చేతుల మీదుగా పాపన్న గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. తనకు జిల్లా ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తలంగాణ గౌడ సంక్షేమ జనన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు రామచంద్రయ్యగౌడ్, రాష్ట్ర అధ్యక్షులు గుండాల మల్లేష్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు సురిగి రమేష్‌గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్‌లకు పాపన్న గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్‌జిలో 26న భూమయ్య సాహిత్య స్వర్ణోత్సవంపై జాతీయ సదస్సు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో,తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఈ నెల 26న ఆచార్య అనుమాండ్ల భూమయ్య సాహిత్య స్వర్ణోత్సవంపై జాతీయ సదస్సు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ వెల్దండి శ్రీధర్ తెలిపారు.ప్రారంభ సమావేశానికి తెలంగాణ శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి విశిష్ట అతిథిగా,డాక్టర్ సంగనభట్ల నర్సయ్య ఆత్మీయ అతిథిగా హాజరవుతారని తెలిపారు.

## కురిసిన వర్షానికి నేలకొరిగిన వరిపంట



**ప్రజాపక్షం/అర్వపల్లి** : మండల కేంద్రంలో గత రాత్రి బలమైన ఈదురుగాలులతో వర్షం కురిసింది. వర్షం మూలంగా చెరువులకు కుంటల్లోకి కొంత నీరు చేరింది. ఈ వర్షం మూలంగా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నా కొంత మంది రైతులకు మాత్రం బాధను మిగిల్చింది. చేతికాడికి వచ్చిన వరి పంట పూర్తిగా ఈదురు గాలలకు నేలకొరిగింది. మండల కేంద్రానికి చెందిన పులిచర్ల ప్రభు అనే రైతు తన వరి పంట నేలకొరగడంతో కన్నీటి పర్యంతమై తన ఆవేదనను మీడియాకు తెలిపారు.

## పోషకాహారమే ఆరోగ్యానికి పునాది




**ప్రజాపక్షం/నకిరేకల్** : పిల్లలు,గర్భిణులు,బాలింతలు సరైన పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ పునాది సాధ్యమవుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ అస్రా అంజుమ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కడపర్తి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనతను నివారించడంలో, శారీరమానసిక ఎదుగుదలలో స్థానికంగా దొరికే ఆకుకూరలు,కూరగాయలు,తృణధాన్యాలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. సూపర్‌వైజర్ భవాని, అంగన్వాడీ టీచర్లు ఆకుల లింగమ్మ, వై. రాజేశ్వరి, ఆయా శోభ పాల్గొన్నారు.

## కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/గుండాల;** గుండాల మండలంలో భూరికార్డులను అక్రమంగా మార్చి రిజిస్ట్రేషన్ చేసినట్లు వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. గురువారం గుండాలలో సిపిఎం మండల కమిటి సమావేశం జరిగింది.మద్దె పు రం రాజు మాట్లాడుతూ భూముల రికా ర్డులను మా ర్చి అక్రమాలకు పాల్పడితే ప్రజల భూ హక్కులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ వ్యవహారంపై సమగ్ర మైన పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## ఐకమత్యంతోనే చేనేత సంఘం అభివృద్ధి



**ప్రజాపక్షం/నాంపల్లి** : నరసింహస్వామి చేనేత సహకార సంఘం అభివృద్ధికి సభ్యులంతా ఐకమత్యంతో పనిచేయాలని, చేనేత కార్మికుల సంక్షేమం, సంఘం అభివృద్ధికి సభ్యుల భాగస్వామ్యం ఎంతో అవసరమని సంఘం మాజీ అధ్యక్షులు,అడ్వకేట్ నక్క రవీందర్ పేర్కొన్నారు.సంఘం 32వ సాధారణ మహాసభ గురువారం స్థానిక నక్క సునంద ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షురాలు నక్క యాదమ్మ సహకార పతాకాన్ని ఆవిష్కరించి సభకు అధ్యక్షత వహించారు.నాంపల్లి గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నక్క రవీందర్ కొత్త సభ్యత్వాలను ప్రోత్సహించి,అర్హులైన సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమహాసభలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు నక్క చంద్రమౌళి,కర్నాటి జయప్రకాష్, సంగెపు పరంధాములు,పున్న కోటేశ్వర్,కర్నాటి నాగరాజు,కోట అయోధ్య,కర్నాటి శ్రీహరి,పిల్లలమర్రి రంగయ్య,ప్రధాన కార్యదర్శి లక్ష్మి,గంజి సంజీవ, రుద్ర వెంకటేశ్వర్లు,గుర్రం శ్రీరాములు, భిక్షమయ్య, కర్నాటి విజయ్,వింజమూరి సురేందర్‌తో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే సామాజిక సేవా భావం




**ప్రజాపక్షం/నాగార్జునసాగర్** : విద్యార్థి దశ నుండే సామాజిక సేవపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బి.సతీష్ చంద్ర విద్యార్థులకు సూచించారు. గురువారం నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవితంలో పర్యావరణ పరిరక్షణ కూడా ఒక గొప్ప సేవ అని, సేవ చేసినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిదని అన్నారు.ఐక్యరాజ్యసమితి ప్రకటించిన సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ లో 17వ లక్ష్యంగా పర్యావరణ పరిరక్షణ ఉందని,దీనిపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రత్యేక కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాజ సేవ ద్వారా వ్యక్తిత్వ వికాసం,నాయకత్వ లక్షణాలు అలవడతాయని,విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు చింతపల్లి వెంకటయ్య,ప్రసన్నలక్ష్మి,అధ్యాపకులు గోపాలకృష్ణ, సైదమ్మ,ఉపేంద్ర చారి,జాన్ రెడ్డి, రవీందర్,మేరీనా,శంకర్,మాధురి పాల్గొన్నారు.

## పంట సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**ప్రజాపక్షం/చండూరు:** పంటల సాగులో రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వార చీడపీడలను నియంత్రించవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ సూచించారు. గురువారం చండూరు మండలం తుమ్మారెడ్డిగూడెం రైతు వేదికలో వ్యవసాయ శాఖ ,వ్యాసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ మునుగోడు డివిజన్ ఆధ్వర్యంలో రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం మునుగోడు డివిజన్ ఏటిఎంఎ చైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ,ప్రభుత్వ వ్యవసాయ కార్యక్రమాలు ,పంటల సాగులో పాటించాల్సిన మెళకువలపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లే దిశగా అడుగులు వేయాలని అన్నారు. గోఆధారిత వ్యవసాయం చేయాలని విచక్షణరహితంగా పురుగు మందుల వాడకం తగ్గించాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్ , మండల వ్యవసాయ అధికారి మల్లేశం , ఉద్యాన శాఖ అధికారి విద్యాసాగర్ , వెటర్నరీ డాక్టర్ రమేష్ ,ఆత్మ డైరెక్టర్లు , ఏఈఓలు నాగార్జున, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి శస్త్రచికిత్సకు ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక నందికొండ మున్సిపాలిటీ కి చెందిన చిన్నారి జశ్విక తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతుండటంతో ఆమె తల్లి త్రివేణి నల్లగొండలోని అక్షర హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం చిన్నారికి అపెండిసైటిస్ ఉన్నట్లు నిర్ధారించిన వైద్యులు శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉందని కుటుంబ సభ్యులకు సూచించారు. ఆపరేషన్‌కు అయ్యే ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబ సభ్యులు విబిఎన్ ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి నినన్ వెంటనే స్పం దించి అక్షర హాస్పిటల్‌ను సందర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. చిన్నారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ నూకల చెన్నారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి మానవత్వంతో అండగా నిలిచి,మేమున్నాం అనే భరోసా కల్పించడమే విబిఎన్ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఆపదలో ఉన్న చిన్నారికి సహాయం చేయగలిగిన దాతలు, సేవా భావం కలిగిన ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు.



## 42వ రోజుకు చేరిన బుల్లెట్ ట్రైన్ దీక్ష

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బుల్లెట్ ట్రైన్ రిలే నిరాహార దీక్ష గురువారంతో 42వ రోజుకు చేరుకుంది. దీక్షలో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కమిటి సభ్యులు, పలు ప్రజా సంఘాల నాయకులు దీక్షలో కూర్చోగా పలువురు నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. జాతీయ రహదారి 65కు సమాంతరంగా ఆనుకొని సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ సాధించేంత వరకు విశ్రమించేది లేదన్నారు. వర్షాని కూడా లెక్కచేయకుండా దీక్షలో కూర్చోవడం అభినందనీయమన్నారు. దీక్షలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, చల్లమల్ల నరసింహ, వెలుగు వనిత, జర్నలిస్టులు భూపతి రాములు గౌడ్, కందుకూరి యాదగిరి, ఎర్ర అఖిల, నాగవెల్లి కరుణాకర్, రవీందర్ నాయక్ తదితరులు కూర్చోగా సట్టు నాగయ్య, గుండు శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ నాగయ్యలు సంఘీభావం తెలిపారు.


## ప్రజలందరిపై గణనాథుడి ఆశీస్సులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి, 21వ వార్డు కౌన్సిలర్ పోలగాని బాలు గౌడ్ ఆకాంక్షించారు. గురువారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో పిఎస్ఆర్ యూత్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉత్కంఠగా నిర్వహించిన లక్కీ డ్రాలో కేసారం గ్రామానికి చెందిన బత్తుల మల్లేష్ పూజిత దంపతుల పేరుపై బుల్లెట్ బైక్‌తోపాటు 21 కిలోల లడ్డూ బహుమతి లభించింది. శ్రీరామ్‌సాయిరాం సంధ్య దంపతులు 26 కిలోల లడ్డూను రూ.33వేల వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు మురళి, నరేష్, సైదులు, గణేష్, సాయిదీప్, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం

**ప్రజాపక్షం/చింతపల్లి** : మండల పరిధిలోని పలు గ్రామాలలో భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజలు అందుకున్న వినాయకుడి శోభయాత్ర కన్నుల పండుగగా కొనసాగింది. అందులో భాగంగా మండల పరిధిలోని ధైర్యపురి గ్రామానికి చెందిన ఆ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ అనితదాస్ వినాయకుడి లడ్డూని లక్షఇరవై వేల రూపాయలకు వేలం పాట పాడి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆమె భగవంతుని కోరుకున్నట్టు తెలిపారు. వినాయకుడి లడ్డూను సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ వారిని ఘనంగా సత్కరించింది.



## వి.బి నగర్ గణనాథుడి లడ్డూ రూ.40,116కు వేలం

**ప్రజాపక్షం/తిరుమలగిరిసాగర్** :హాలియా పట్టణం లోని 7వ వార్డు విబి నగర్‌లో శ్రీగణేష్ నవరాత్రి ఉత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భా గంగా శ్రీ గణేష్ యూత్ (మామిడి చెట్టు) ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన గణనాథుడి లడ్డూ వేలం పాటను నిర్వహిం చారు.ఈ వేలం పాటలో తిరుమలగిరిసాగర్ మండలం బోయగూడెం గ్రామానికి చెందిన మండల శ్రీనివాస్, సుజాత దంపతులు రూ.40,116లకు లడ్డూ ను దక్కిం చుకున్నారు. భక్తులు,ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో వేలం పాట ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వెంకన్న, గావుల శ్రీను, వీరబోయిన నవీన్ యాదవ్,సాలయ్య యాదవ్,అశోక్, తక్కెలపల్లి కృష్ణ,వెంకటయ్య,శ్రీరామ్ యాదవ్, వీరబోయిన ప్రవీణ్ పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో భూముల రీ-సర్వే

**ప్రజాపక్షం/నాంపల్లి** :భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా నాంపల్లి మండలంలో రీసర్వే పనులు వేగంగా సాగుతున్నాయని తహసీల్దార్ అంబటి ఆంజనేయులు తెలిపారు.మొదటి విడతలో భాగంగా మండలంలోని మల్లారెడ్డిగూడెం, తిరుమలగిరి,బ్రాహ్మణవెల్లంల గ్రా మాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇందులో ఇప్పటికే రెండు గ్రామాల్లో సర్వే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని,మిగిలిన గ్రామంలో త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూముల హద్దులు,విస్తీర్ణాన్ని క్షేత్రస్థాయి లో కొలిచి రికార్డులతో సరిపోలుస్తున్నామని అన్నారు. ఈ రీసర్వే పూర్తయితే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.రైతులు,భూ యజమానులు తమ పట్టా పాస్ బుక్స్,ఇతర పత్రాలతో సర్వే సిబ్బందికి సహకరించాలని ఎమ్మార్వో కోరారు.

## రూ.2.75 లక్షలకు దక్కించుకున్న భక్తుడు

**ప్రజాపక్షం/కేతేపల్లి** : మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శ్రీ రాఘవేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం పాట అత్యంత ఉత్సాహంగా సాగింది. భక్తులు పోటాపోటీగా పాల్గొన్న ఈ వేలంలో వినాయకుడి లడ్డూ ఏకంగా రూ.2 లక్షల 75 వేలకు వేలం పలికి సరికొత్త రికార్డు సృష్టించింది.గ్రామానికి చెందిన కర్నాటి వెంకయ్య ఈ లడ్డూను కైవసం చేసుకున్నారు. కుమారు డు రామారావు పేరు మీద లడ్డూను దక్కించుకు న్నారు. ఈ వేలం పాటను తిలకించేందుకు గ్రామస్తులు, చుట్టు పక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కేతేపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది.

## రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/డిండి;** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను గురువారం పడమటితండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మూనావత్ దివ్య శంకర్‌నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్య, ఉప సర్పంచ్ జయ లక్ష్మణ్‌నాయక్, వార్డు సభ్యులు రవినాయక్, మంజుల, సేవా, బుజ్జి, లాలు, కృష్ణ, నరేష్, రేషన్ డీలర్ జగన్, రాము, చందు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/డిండి;** ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) 90వ వార్షికోత్సవ వేడుక లను విజ్ఞానవంతులైన విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం డిండి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయ న ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల సమక్షంలో వార్షికోత్సవ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 28, 29, 30తేదిల్లో హనుమకొండ జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ మహాసభలు అత్యంత వైభవంగా జరగనున్నాయని తెలిపారు. దేశంలో విద్యార్థుల హక్కుల పోరా టంలో, నాణ్యమైన విద్యా సాధనలో ఏఐఎస్ఎఫ్ పోషిస్తున్న పాత్ర అనితర సాధ్యమని పేర్కొన్నారు.




విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలపై, విద్యా ర్థుల సంక్షేమం కోసం నిర్వహించే ఈ మూడు రోజుల మహాసభలకు డిండి మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు సిద్ధు, చింటూ, వికాస్, కుమార్, తమీమ్, నిఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువ టూరిజం క్లబ్‌లతో విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న యువ టూరిజం క్లబ్‌ల ద్వారా విద్యార్థులకు దేశంలోని విభిన్న సాంస్కృతిక, చారి త్రక, ప్రకృతి వారసత్వ సంపదలపై పూర్తి అవగా హన పెరుగుతుందని కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపల్ ఎం.భీమార్జునరెడ్డి తెలిపారు. గురు వారం కళాశాల ఆవరణలో విజేత విద్యార్థికి అభి నందన సభ నిర్వహించారు. విద్యార్థి దశలోనే పర్యాటక రంగం పట్ల చైతన్యం పెంపొందించడం ద్వారా నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం లభిస్తాయని చెప్పారు. ప్రపంచ పర్యాటక దినో త్సవం సందర్భంగా నల్గొండ జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నాగార్జున డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కేవీ ఎం డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి శివప్రసాద్




డ్యాన్స్ విభాగంతో పాటు షార్ట్ ఫిలిం విభాగం లోనూ ద్వితీయ బహుమతులు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ కార్యక్ర మంలో యువ టూరిజం క్లబ్ కన్వీనర్ డాక్టర్ పి.రవీందర్, ఐక్యూఏసీ సమన్వయకర్త నాగరాజు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జ్యూరీ సభ్యుడిగా వాకిటి మధు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రచనా పోటీలకు రాష్ట్ర స్థాయి అవార్డులు అందించే జ్యూరీ సభ్యుడిగా మిర్యాలగూడకు చెందిన వాకిటి మధును ప్రభుత్వం నియమించింది. గురువారం బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ పేరిట యువతలోని సృజనా త్మక ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ రకాల రచనలు, పాటలు, జానపద గేయాలు, తక్కువ నిడివి గల వ్యాసాలను ఆహ్వానిం చింది. ఈ పోటీల్లో ఉత్తమంగా ఎంపికైన రచనలు, ఇతర సృజనాత్మక అంశాలకు అవార్డులు అందజే యనున్నారు. రచనల విభాగానికి సంబంధించిన జ్యూరీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డిని జ్యూరీ చైర్మన్‌గా నియమించగా, పొన్నం రవి చంద్ర, అయినంపూడి శ్రీలక్ష్మి, వాకిటి మధును జ్యూరీ సభ్యులుగా నియమించింది. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి తగిన గుర్తింపు కల్పించేందుకు ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. షార్ట్ ఫిల్మ్, పాటలు, జానపద గేయాలు, తక్కువ నిడివి గల రచనా వ్యాసాల ద్వారా యువత తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం లభించనుంది.రాష్ట్ర స్థాయి జ్యూరీ సభ్యుడిగా వాకిటి మధుకు బాధ్య తలు అప్పగించడంపై మిర్యాలగూడకు చెందిన జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. రచనా రంగంలో ప్రతిభను గుర్తించే ప్రక్రియలో జ్యూరీ సభ్యుడిగా ఆయనకు అవకాశం దక్కడం మిర్యాల గూడకు గర్వకారణమని పేర్కొన్నారు. వాకిటి మధు నియామకం పట్ల జర్నలిస్టులు ఖాజా హామీ దుద్దీన్, రంగా శ్రీనివాస్, ఎండి. అస్లాం, పుప్పాల యాదగిరి హర్షం వ్యక్తం చేశారు.

## బార్ అసోసియేషన్ విధుల బహిష్కరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హైదరాబాద్‌లోని అత్తాపూర్ పోలీసు స్టేషన్‌లో న్యాయవాదు లపై పోలీసులు జరిపిన అనుచిత ప్రవర్తన, దౌర్జన్య కాండను తీవ్రంగా నిరసిస్తూ మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధుల బహిష్కరణ చేపట్టి నిరసన



వ్యక్తం చేశారు. ఈ నెల 22న అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో న్యాయవాది షేక్ అఖీద్ జునైద్, మహిళా న్యాయవాది పిజ్జప పట్ల పోలీసులు అత్యంత అమానుషంగా వ్యవహరించి భౌతిక దాడులకు పాల్పడటం చట్టాన్ని రక్షించాల్సిన వారే కాలరాయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనను ఖండిస్తూ మిర్యాలగూడలోని 5 కోర్టుల పరిధిలో న్యాయవాదులు ఎవరూ విధులకు హాజరు కాకపోవడంతో కోర్టు కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి.అంతకుముందు మిర్యాల గూడ బార్ అసోసియేషన్ అత్యవసర జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి నిరసన తీర్మానాన్ని ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్, జూని యర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## లోతట్టు ప్రాంతాల పరిశీలన

**ప్రజాపక్షం/మునగాల:** మంగళవారం సాయంత్రం నుంచి కురు స్తున్న భారీ వర్షాల వల్ల మండల కేంద్రంలో కొన్ని ప్రాంతాలు మునిగిపోయే ప్రమాదం ఉందని సమాచారం తెలుసుకున్న ఎంపి డివో రమేష్ దీన్‌దయాల్, సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ లు బుధవారం పరిశీలించారు. గ్రామంలోని తహసిల్దార్ కార్యాలయం, పబ్లిక్ స్కూల్, ఎంపిడివో వెనుక ప్రాంతం, చెరువుకట్ట ప్రాంతంలోని వెనుక భాగంలోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవ డంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పంచా యతీ సిబ్బందితో కలిసి పర్యటించి జెసిబి సాయంతో కాలువలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, ఎంపివో నరేష్, ఇన్‌ఛార్జి కార్యదర్శి ఉపేందర్‌రావు, జీపీవో జానకిరాములు, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, సైదా, నాగేష్, పంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ పీజీలో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన మైనం భవ్య



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో మిర్యాలగూడకు చెందిన మైనం భవ్య జాతీయ స్థాయిలో 698వ ర్యాంకు సాధించి ఘన విజయాన్ని నమోదు చేసింది. గురువారం ఈ విద్యాసంబంధిత వివరాలను పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు వెల్లడించారు. మిర్యా లగూడ నివాసి మైనం కృష్ణయ్య, ఉమ దంపతుల కుమార్తె అయిన భవ్య ఇటీవల జూలై మాసంలో పాండిచ్చేరిలోని ప్రముఖ జిప్‌మర్ వైద్య కళాశాల నుంచి ఎంబీబీఎస్ పట్టా పొందింది. దేశవ్యాప్తంగా మొత్తం 2 లక్షల 66 వేల మంది వైద్య విద్యార్థులు హాజరైన ఈ అత్యంత పోటీతో కూడిన నీట్ పీజీ పరీక్షలో భవ్య ప్రతిభ చాటి జాతీయ స్థాయిలో 698వ ర్యాంకును కైవసం చేసుకుంది.సాధిం చిన ఉత్తమ ర్యాంకు ఆధారంగా పీజీ కోర్సులో రేడియాలజీ విభా గాన్ని ఎంచుకుని ఉన్నత చదువులు అభ్యసించనున్నట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం

**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** ఆయుర్వేద వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యాధికారిణి దుర్గిల అన్నారు. గురువారం చిలుకూరు మండల పరిధిలోని పోలేనిగూడెం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను గ్రామ సర్పంచ్ బాదె లింగయ్యతో కలిసి ప్రారంభించారు. అంతర్జా తీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా 105 మంది ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు వైద్యాధికారిణి దుర్గిల అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయు ర్వేదం ద్వారా ఆరోగ్యంను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని, ఆయుర్వేదం, యోగా వంటి సంప్రదాయ ఆరోగ్య విధానాలను పాటించి దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంబాబు, గ్రామపెద్దలు కాశీ, రమేష్‌కుమార్, ఫార్మసిస్ట్ శ్రీదేవి, యోగా ఇన్‌స్ట్రక్టర్లు సిహెచ్ భవాని, ధన్‌వీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా

**ప్రజాపక్షం/డిండి;** రైతాంగానికి వ్యవసాయానికి సంబంధించి 16 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేవరకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఏడి కార్యాలయం ఎదుట దేవరకొండలో నిర్వహించనున్న ధర్నాకు డిండి మండలం నుండి అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రస్థాయి వేడుకలకు బుచ్చయ్యకు ఆహ్వానం

**ప్రజాపక్షం/ఆత్మకూరు(ఎం) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వేడుకలు ఈనెల 26న రవీంద్రభారతిలో జరగనున్న రాష్ట్రస్థాయి ఉత్సవాలకు మండల కేంద్రానికి చెందిన రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎలిమినేటి బుచ్చయ్యకు ఆహ్వానం అందింది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఐలమ్మ జయంతి వేడుకలకు ఆహ్వానం అందడం సంతోషంగా ఉందన్నారు.

## సమాజంలో మార్పులు తీసుకువచ్చే నాయకురాలుగా ఎదగాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** సమాజంలో మార్పులు తీసుకువచ్చే నాయకురాలుగా ఎదగాలని వాయిస్ ఫర్ గరల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనుష భరద్వాజ్ అన్నారు. గురువారం మండలంలోని అన్నంపట్ల గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 17 నుండి 24 వరకు నిర్వహించిన వాయిస్ ఫర్ గరల్స్ అనే భారత జాతీయ టెస్ట్ స్ట 1882న ఏర్పడింది ఈ సమస్త ముఖ్య ఉద్దేశం కౌమార దశలోని యువతులను శక్తివంతం చేసేందుకు ,లింగ సమానత్వం కోసం ఏర్పడిన సంస్థ భారత దేశంలో మూడు లక్షల 50 వేల పైగా యువతులను చైతన్యం చేసింది హైదరాబాద్ మేడ్చల్ డిగ్రీ కళాశాలలో 40 మంది యువతులను చేర్చుకుని వారిని మానసిక పునరుత్పత్తి ఆరోగ్యము ఆర్థిక ప్రణాళిక పనులపై అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధా ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలో బుధవారం సాయంత్రం పొద్దుపోయోవరకు గ్రామాల్లో వినాయక నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. వినాయక నిమజ్జనం భక్తి శ్రద్ధలతో కోళాటాలతో ,నృత్యాలతో ఘనంగా నిర్వహించి నిమర్జనం చేశారు.



# డిండి ప్రాజెక్టుకు నీళ్లు తెచ్చే బాధ్యత నాది...

### పది రోజుల్లో నీటిని విడుదల చేయించేందుకు కృషి చేస్తా : ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/డిండి;** డిండి ఆయకట్టు రైతుల పంటలు ఎండిపోకుండా కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్షమని పంటలకు నీళ్లు తేచ్చే బాధ్యత నాదని దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ అన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డిండి మండల కేంద్రంలోని కార్యనిర్వహక ఇంజనీర్ కార్యాలయంలో గురువారం నీటిపారుదల శాఖ అధికారులతో ఎంఎల్ఏ బాలునాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. డిండి ప్రాజెక్టు నీటి లభ్యత, ఆయకట్టు పరిస్థితులు, సాగునీటి అవసరాలు, ప్రస్తుత నీటి నిల్వలు, నీటిని అందించే మార్గాలపై అధికారులతో ఎంఎల్ఏ సమగ్రంగా చర్చించారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రధానంగా కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుగా రాష్ట్రనీటిపారుదల శాఖ పేర్కొంటుంది. వర్షాలు సరిగ్గా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం నా దృష్టిలో ఉందని డిండి ప్రాజెక్టులోకి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి నీటిని తీసుకురావడానికి ఆయా ప్రాంతాల ఎంఎల్ఏలతో సమన్వయం చేసుకుంటున్నానని ఇప్పటికే వారితో మాట్లాడానని డిండి ప్రాజెక్టుకు నీరు రావడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నానని ఎంఎల్ఏ తెలిపారు. పది రోజుల్లో డిండి ప్రాజెక్టులోకి నీటిని తీసుకురావడానికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్రావు, మండల పార్టీ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ రవి, నాయకులు సాయికుమార్, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

## 27న యాదగిరిగుట్టలో ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/వలిగొండ :** ఈనెల 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఉద్యమకారుల ఫోరం తొమ్మిదో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవాధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా గౌరవ సలహాదారు బొడిగె సుదర్శన్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షల సాధన కోసం గత తొమ్మిదేళ్లుగా డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యమకారుల హక్కులను మేనిఫెస్టోలో చేర్పించడంలో ఉద్యమకారుల పోరాటం కీలక పాత్ర పోషించిందన్నారు.

ఈనెల 27న యాదగిరిగుట్టలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్, జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణంలో నిర్వహించనున్న తొమ్మిదో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో చిలుగూరి సత్తిరెడ్డి, కదిరేణి స్వామి, ఐటీ పాముల పుష్పమ్మ, కన్నెకంటి శ్రీనివాసచారి, కొండూరు శ్రీరాములు, సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, దండ మల్లికార్జున్, ఉక్కుర్తి స్వామి, పారుపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విసిని కలిసిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం



**ప్రజాపక్షం/రామన్నపేట :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ను విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు కలిసి దివ్యాంగ విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో దివ్యాంగుల హక్కుల చట్టం2016పై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ వీసీని కోరారు.చట్టం పై సాధారణ విద్యార్థులకు కూడా దివ్యాంగుల హక్కులు, చట్టపరమైన రక్షణలు,సమాన అవకాశాలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి దివ్యాంగ విద్యార్థికి వారి అర్హతకు అనుగుణంగా విశ్వవిద్యాలయంలోని అన్ని కోర్సుల్లో సమాన అవకాశాలు కల్పించాలని,విద్యాభ్యాసంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా చర్యలు విద్యార్థుల సమస్యలు, హక్కులు మరియు చట్టపరమైన అంశాలను వీసీకి వివరించి, సంబంధిత అంశాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్,రాష్ట్ర సహాయక కార్యదర్శి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి ఎడతెరిపి లేకుండా వాన

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలో బుధవారం రాత్రి అంతా ఎడతెరిపి లేకుండా వాన చెరువుకుంటల్లోకి నీళ్లు జలకళ సంతరించుకున్నాయి.ధర్మారం చెరువు అలుగుపోస్తుంది. అట్టి నీటితో బిక్కేరువాగుపై ధర్మారం చెక్ డాం నిండి అలుగుపోస్తుంది, వర్ధమానుకోట చెక్ డాంలోకి నీళ్లు చేరుతున్నాయి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈవాన వానాకాలం పంటకు మేలు చేస్తూ యాసంగి పంటకు మనోధైర్యం ఇచ్చిందని రైతులు పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం రోజే నిమర్జనం తర్వాత పెద్ద వాన కురువడం వినాకుడు తన తల్లితో కొట్లాడి నీళ్ళు తెచ్చుకుంటాడనే నమ్మకం భక్తుల్లో నెలకొంది. కరువు ఎల్లకాలం కాలం ఒకేరోజు సామేలు రైతులు గుర్తుచేస్తున్నారు






## స్వచ్ఛత సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని,విద్యార్థులు స్వచ్ఛత సందేశాన్ని తమ కుటుంబాలకు, పరిసరాలకు తీసుకెళ్లాలని ఎఫ్‌సీఐ నల్లగొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ సూచించారు.స్వచ్ఛతలో భాగస్వామ్యం స్వచ్ఛ భారత్, వికసిత భారత్ అనే థీమ్‌తో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా2026లో భాగంగా ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో గురువారం డైట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛత దూతలుగా మారి పరిశుభ్రత ప్రాముఖ్యతను ఇతరులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలె వెంకటయ్య,ఎఫ్‌సీఐ సీనియర్ అధికారులు పవన్,ఆదిమల్ల శంకర్, కాశిరెడ్డి,ధీరజ్,ఉద్యోగులు షాహిద్,ప్రవీణ్,యమున, మమత, దివ్య,కార్యక్రమ నిర్వాహకులు క్రాంతి పాల్గొన్నారు.

## తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సురిగి రమేష్ గౌడ్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గౌడ సంఘ సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సురిగి రమేష్ గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఫిలింనగర్ కార్యాలయంలో మండలంలోని చందనపల్లి గ్రామానికి చెందిన సురిగి రమేష్ గౌడ్‌ను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు గట్టు రామచంద్రయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు రామచంద్రయ్య గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.గౌడ సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గుండాల మల్లేష్ గౌడ్,తంతనపల్లి శంకర్,పెద్ది వెంకటయ్య,సురిగి సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) యూనిట్1 & 2 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత,సేవాభావం అలవర్చుకోవడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఎన్ఎస్ఎస్ చరిత్ర, సామాజిక సేవ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి,యువత సమాజ అభివృద్ధికై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి కళాశాలలో మొక్కలు నాటడంజరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ చైర్మన్ జగదీష్,ప్రసునదేవి, మాల వెంకట్ రెడ్డి,పున్నారావు, మందడి వెంకట్ రెడ్డి,కిరణ్ కుమార్,కవిత,నిర్మల,రాజేశ్వరి, నరసింహారావు,నగేష్,శ్రీకాంత్, ఉపేందర్,రావ్ కరుణ, ఉమారాణి,పరిసరం శ్రవణ్, నాగమణి పాల్గొన్నారు.





## చౌదరి చెరువు పరిశీలన

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలోని చౌదరి చెరువును ఇరిగేషన్ డిఈ రాంప్రసాద్ గురువారం పరిశీలించారు. భారీ వర్షాలతో చెరువు పూర్తి స్థాయిలో నిండి అలుగు పోసే పరిస్థితి ఏర్పడితే వరద నీటి తాకిడితో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. చెరువు పరిసరాల్లో నీటి ప్రవాహ పరిస్థితిని పరిశీలించి, అవసరమైన చోట అప్రమత్త చర్యలు చేపట్టాలని అదేశించారు. తహసిల్దార్ ఎల్.మంగా, సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఆర్ఐ బాబా, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి పాల్గొన్నారు.

## సామూహిక సీమంతాలతో ఐక్యతా భావం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలో సర్పంచ్ ధీరావత్ వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం గర్భిణులకు సామూహిక సీమంతాలను చేసి ఐక్యతా భావం చాటారు.సర్పంచ్ తన సొంత డబ్బులతో చీరలు పంపిణి చేశారు.మంచి పోషకాహారం తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.పోషణ అభియాణ్ లో భాగంగా జరిగిన కార్యక్రమంలో వార్డు మెంబర్స్ మోగిలిపాక అనిత సుధాకర్ కుమ్మరి బుచ్చిబాబు దొడ్డి సుధాకర్ అంగన్వాడి సిసి ,టీచర్స్ ఆశావర్కర్స్ గ్రామపెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** భారీ వర్షాల నేపథ్యంలో మండల కేంద్రంలోని చిన్న చెరువు ప్రమాదాల నివారణకు అధికారులు, రైతులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని గ్రామ పంచాయతీ, రైతులు సమన్వయంతో అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ఎగువ ప్రాంతా రైతులు పొలాల్లోని నీటిని మళ్లించేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు. గ్రామానికి ముఖ్యంగా నీటి వనరైన చిన్న చెరువును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి వృద్ధిని గమనిస్తూ ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## స్పాట్ అడ్మిషన్స్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండలంలోని దేశ్ ముఖి గ్రామంలో నడుపుతున్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల సాయుధ దళాల సన్నద్ధత మహిళా డిగ్రీ కళాశాల భువనగిరిలో నేడు దోస్త్ వన్టైమ్ స్పెషల్ స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నట్లు కళాశాల డైరెక్టర్ కల్నల్ రాజా,ప్రిన్సిపాల్ డా. కె శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సి కెటగిరిలో అన్ని గ్రూపుల్లొ సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఎస్టీ కెటగిరిలో ఎంపిసి రెండు,ఓసి లేదా ఈబిసి కెటగిరిలో ఎంఎస్సి ఎస్ ఒకటి మైనారిటి కెటగిరిలో బిజడ్సి ఒకటి సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.అర్హత ఆసక్తి గలవారు ఉదయం కాలేజిలో హాజరు కావాలని కోరారు.

# పండ్ల మార్కెట్‌తో కోతుల బెడద

కాలనీ వాసుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

భారీ వాహనాల రాకతో దెబ్బతిన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి

పండ్ల మార్కెట్‌ని ఊరికి దూరంగా తరలించాలి





**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 9వ వార్డు వాసవి బజార్‌లో ఇండ్ల మధ్య ఉన్న పండ్ల మార్కెట్‌తో ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండ్ల మార్కెట్‌ను ఇండ్ల మధ్య ఏర్పాటు చేయడంతో నిత్యం కోతుల బెడద ఎదురవుతుంది. కోతులు పండ్ల కోసం మార్కెట్ వద్దకు వచ్చినప్పుడు అందులో పనిచేసే సిబ్బంది ఆ కోతులను వెళ్లగొట్టేందేకు టపాకాయలు పేల్చడంతో కోతులు మార్కెట్ పక్కనున్న ఇండ్లలోకి చొరబడి తినుబండారాలను ఎత్తుకెళ్లడం, ఇంటిపైన ఆరవేసిన బట్టలను చిందర వందర చేస్తున్నాయి. మార్కెట్ నుండి కొన్ని కోతులు పండ్లను ఎత్తుకొని వచ్చి ఇంటి గోడల మీద కూర్చొని తినడంతో పండ్లు దొరకని మిగతా కోతులు ఆ పండ్ల కోసం పోట్లాడుకొని కోపంతో కాలనీ ప్రజల మీద దాడి చేస్తున్నాయి. రాత్రి వేళలో పండ్ల కోసం తిష్ట వేసి ఇండ్ల పైననే కూర్చొవడంతో కాలనీ వాసులకు ఇబ్బంది కరంగా మారుతుంది. ఉదయం పూట పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, కూరగాయాల కోసం వెళ్ళే పెద్దవారు కోతుల నుండి సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని సార్లు రోడ్డు మీదకు వెళుతున్న మోటార్ సైకిల్ వాహనాదారులకు కోతులు అడ్డంగా రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంటిపైన ఉన్న వాటర్ ట్యాంకుల మూతలను కోతులు తీసి పారేసి నీటిలోకి దూకి అందులో స్నానం చేయడం, నీటిని అపరిశుభ్రం చేస్తున్నాయి. డిష్, ఇంటర్‌నెట్, ఇంటికి కరెంట్ సరఫరా అయ్యే సర్వీస్ వైర్లపై కోతి పిల్లలు వెళ్లడం వలన వైర్లు చిందర వందల అయి కరెంట్, టీవి కార్యక్రమాలకు బోరు నీరు పట్టుకోవడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాలనీ వాసులు వాపోతున్నారు.

పండ్ల మార్కెట్‌కు వచ్చిన డిసిఎం వాహనాలు దారికి అడ్డంగా పెట్టడంతో వాసవి బజార్‌లో అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ఫుడ్ వాహనం దారిలేక వెనుదిరుగుతుండడంతో అంగన్‌వాడీ విద్యార్థులకు పోషకాహారం సరైన సమయానికి అందక ఇబ్బందులు పడుతున్నారని అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షం వచ్చినప్పుడు దెబ్బతిన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి వద్ద నీరు నిల్వ ఉండడంతో అందులో దోమలు పెరిగి కాలనీ ప్రజలు జ్వరాల భారీన పడుతున్నారు.

ఈ పండ్ల మార్కెట్ వలన కాలనీ వాసులు ఇలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడంతో పండ్ల మార్కెట్‌ను ఇండ్ల మధ్య నుండి తొలగించి ఊరికి దూరంగా తరలించి తమను కోతుల బెడద నుండి రక్షించాలని అధికారులను కాలనీ వాసులు కోరుతున్నారు.




## విద్యాభివృద్ధికి దివిస్ సహకారం అభినందనీయం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తు విద్యాభివృద్ధికి దివిస్ పరిశ్రమ తోడ్పడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ జి.వసంతనగేష్ అన్నారు.మండలంలోని నేలపట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గురువారం దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం,నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు జయంత్‌కుమార్,నరేష్,ఉపసర్పంచ్ చిన్నం బాలరాజు,వార్డు సభ్యులు అనసూర్య,శ్రవంతి,కవిత,సంజీవరెడ్డి,ఎఎపి చైర్మన్ భార్గవి,ప్రధానోపాధ్యాయులు గిరిధర్ బాబు,సుజాత,ఎస్.మాధవి,దివిస్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు,శివకృష్ణ తదితరులు పాల్గోన్నారు.



## గొర్రెల మార్కెట్ యార్డును వినియోగంలోకి తేవాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో రూ.50 లక్షలతో నిర్మించిన గొర్రెల,మేకల మార్కెట్ యార్డును వినియోగంలోకి తీసుకురావాలని జిఎంపిఎస్ రాష్ట్ర నాయకులు బండారు నర్సింహ్మ డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం మునిసిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల,మేకల మార్కెట్ యార్డు నిర్మించి రెండెళ్ళు గడుస్తున్న నేటికి వినియోగంలోకి తీసుకురాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, మునిసిపల్ కౌన్సిలర్ పాక చిరంజీవియాదవ్,మండల అధ్యక్షులు భీమగోని బాలరాజు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వలస కార్మికుడు మృతి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** రోడ్డు ప్రమాదంలో వలస కార్మికుడు మృతిచెందిన సంఘటన మునిసిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామ స్టేజి వద్ద జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓరిస్సా రాష్ట్రానికి చెంది రాంబాయ్స్ కెవత్(37) లింగోజిగూడెం గ్రామ స్టేజి వద్ద ఉన్న ఓ హోటల్‌లో పని చేస్తున్నాడు.బుధవారం వినాయక నిమజ్జనం కావడంతో



జాతీయ రహదారి65 దాటుతుంటగా హైద్రాబాద్ వైపు వెళ్తున్న ఓ కారు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాంబాయ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.టిఫిన్ సెంటర్ యాజమాని ప్రభుచరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథకుమార్ తెలిపారు.




## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానాలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట లైన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట ఆధ్వర్యంలో టీచర్స్ డే, ఇంజనీర్స్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ 2 లయన్ వెంకటేశ్వరరావు గూడపూరి హాజరయ్యారు. సన్మాన గ్రహీతలుగా ఇంజనీర్లు డిఈ వెంకటేశం, సందీప్ రెడ్డి, ఆశిష్ రాఘవ పాల్గొని సన్మానం అందుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల విభాగంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రహత్ ఖానం,గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ జగదీష్,కే.కోటేష్ ,కే.శేఖర్,పల్లె మోహన్ రెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, మస్తాన్ తదితరులు సన్మానం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట అధ్యక్షులు డాక్టర్ భాస్కరరావు,సెక్రెటరీ లయన్ మహ్మద్ ఉస్మాన్,ట్రెజరర్ లయన్ గంటల నరేందర్ రెడ్డి,జోన్ చైర్ పర్సన్ జినుకల ప్రభాకర్,రీజియన్ చైర్ పర్సన్ లయన్ సంజీవరెడ్డి సిరిగిరెడ్డి పాల్గొన్నారు.

## వైదిక సాంప్రదాయ పద్ధతిలో గణేష్ నిమజ్జనం




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి పట్టణంలోని అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీభక్తాంజనేమ స్వామి ఆలయంలో ప్రతిష్టించిన గణనాధుని నవ రాత్రులు ముగిచుకొని గురువారం వైదిక సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీరామ పూజ పరిషత్ భజన కీర్తనలచే రథోత్సవ ఊరేగింపు కనుల పండువగా భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం అధ్యక్షుడు గుజ్జ సత్యం యూత్ అధ్యక్షుడు జోగు రవిందర్, దేవాలయ అధ్యక్షుడు బల్ల దుర్వాసులు, చేనేత సహాకార సంఘం డైరెక్టర్ భారత వాసుదేవ్, ఆలయ కార్యదర్శి జోగు లక్ష్మి నారాయణ, సహాయ కార్యదర్శి వనం ఉభయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత... అందరి బాధ్యత....



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** గ్రామాల్లో పరిశుభ్రత ప్రజలందరి బాధ్యతని యాదాద్రిభువనగిరి జెడ్పీ సిఈఓ శోభారాణి అన్నారు.చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామాన్ని గురువారం సందర్శించారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఆర్అండ్‌బి నుండి మంజూరైన రోడ్డును పరిశీలించారు.అనంతరం గ్రామంలో పంటపోలాల్లో నిర్మిస్తున్న కుంటఫాండ్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి ఎద్దడి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకి శ్రీలత సుందరయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,పంచాయతీ కార్యదర్శి పద్మజ,మాజీ సర్పంచ్ అంతటి రమేష్,వార్డు సభ్యులు సప్పిడి ప్రభాకర్‌రెడ్డి,ఎపిఓ ఈశ్వరయ్య పాలల్గొన్నారు.

## చిరుధాన్యంలోనే అధిక పోషకాలు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** చిరుధాన్యంలోనే అధిక పోషకాలు ఉంటాయని మోత్కూర్ ఐసిడిఎస్ సిడిపిఓ నాజీ అన్నారు.తుక్కాపురం గ్రామంలో జరిగిన పోషక పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సరియైన పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వాణిశ్రీ,సర్పంచ్ సింగపాక వాణిశ్రీ, ఉపాధ్యాయులు శోభారాణి,అంగన్వాడీ టీచర్ సువర్ణ,ఆయా సునీత,గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.